నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY



నేటిధాత్రి TELUGU DAILY

**రిపోర్టర్లు కావలెను**

గత"20 సంవత్సరముల"నుండి అత్యంత ప్రజాధరణ పొందుతున్న "నేటిధాత్రి" దినపత్రికలో పనిచేయుటకు

"ఆంధ్రప్రదేశ్ "లోని అన్ని జిల్లాలకు

"స్టాఫ్ రిపోర్టర్లు"మరియు"మండల రిపోర్టర్లు" కావలెను

ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలసిన నెంబర్లు 9908658888 8297779999



బుధవారం 18-09-2024 పేజీలు : 8 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 143 రూ॥ 6.00








# కూటమికి ఉక్కు పరీక్ష!

## ఆంధ్రుల హక్కు నినాదానికి బూజుపట్టిందా?




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888




- స్టీల్ ప్లాంట్ అమ్మకానికే కేంద్రం సై!
- జగన్‌ను నిన్నటిదాకా నిందించారు!
- జగన్ స్టీల్ ప్లాంట్ అమ్మకానికి సహకరించారన్నారు.
- జనసేనాధినేత ఉద్యమాలు చేశాడు.
- అధికారంలోకి రాగానే సైలెంట్ అయ్యాడు.
- మళ్ళీ స్టీల్ ప్లాంట్ అమ్మకం తెరమీదకు...
- జనసేనకు పట్టడం లేదెందుకు...
- స్టీల్ ప్లాంట్ అమ్మకాన్ని అడ్డుకోలేరా!
- కేంద్రం నిర్ణయాన్ని వ్యతిరేకించలేరా!
- పొత్తు ధర్మం ఎవరికోసం!

హైదరాబాద్,నేటిధాత్రి: విశాఖ ఉక్కు కోసం సాగిన ఉద్యమాలన్నీ ఉట్టి మీద పెట్టేసే తరుణం వచ్చినట్లే...విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని సాధించుకున్న స్టీల్ ప్లాంట్ ఇక చరిత్రగానే మిగిలిపోతోందా? ఒకనాడు ఐదు వేల కోట్లతో మొదలై ఇప్పుడు లక్షల కోట్ల రూపాయల ఆస్థిగా మారి కనుమరుగు కానుందా? ఉద్యోగులకు బలవంతంగా విఆర్ఎస్ ఇస్తున్న పరిస్థితులు రాజకీయ పార్టీలకు కనిపించడం లేదా! విశాఖ స్టీల్ ప్లాంట్ మీద ఇంతగా ఎందుకు పగపట్టారు. లాభాలతో నడుస్తున్న కంపనీని ఖాయిలా పరిశ్రమగా ఎందుకు మార్చుతున్నారు. తక్కు కింద కంపనీని ఎందుకు అమ్మేయాలనుకుంటున్నారు. ఇలాంటి ప్రశ్నలకు ఇప్పుడు కూటమి బాగస్వామ్య పక్షాలైన తెలుగు దేశం, బిజేపి రాష్ట్ర నాయకత్వం, జనసేనలు సమాధానాలు చెప్పి తీరాలన్న డిమాండ్ పెరుగుతోంది. అయితే కూటమి ప్రభుత్వాన్ని విశాఖ ఉక్కు సమస్య ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటు పరం చేసేందుకు కేంద్రంలోని నరేంద్ర మోడీ



సర్కారు ప్రయత్నం చేస్తోంది.అయితే దీనిని వ్యతిరేకిస్తు ఇక్కడి కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నారు. రిలే నిరాహార దీక్ష లు కూడా చేస్తున్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గడం లేదు. ప్రైవేటు పరం చేయాలన్న నిర్ణయంపై వెనక్కి తగ్గుతున్నట్లు కనిపించడం లేదు. పైగా శరవేగంగా ప్రైవేటు పరం చేసే చర్యలు మాత్రం స్పష్టంగా కనిపిస్తున్నాయి. నరేంద్ర మోడీ సర్కారు ఒకసారి నిర్ణయం తీసుకున్న తర్వాత వెనక్కి తగ్గిన దాఖలాలు లేవు. తాజాగా ఉక్కును కరిగించే( బ్లాస్ట్ ఫర్నేస్) యూనిట్ను మూసివేసినట్టు కార్మికులు ఆరోపిస్తున్నారు. నిజానికి ఇప్పటికే



ఒక బ్లాస్ట్ ఫర్నేస్‌ను మూసేశారు. తాజాగా మరో యూనిట్‌ను కూడా ఆపేశారని సమాచారం. సహజంగా విశాఖలో కనీసం 90 రోజులకు సరిపడా బొగ్గును నిలువ వుంచుతారు. ప్రస్తుతం బొగ్గు15 రోజులకు అవసరమైనంత మేరకే వుందంటున్నారు. కొత్తగా బొగ్గు కొనుగోలు చేయడం లేదు. అదేసమయంలో స్టీల్ ప్లాంట్ కు ఇప్పటికే బొగ్గును ఆపేశారు. దీంతో ఉత్పత్తి 70 శాతం నిలిచిపోయింది. మరోవైపు శాశ్వత ఉద్యోగులకు వాలంటరీ రిటైర్మెంట్ ఇస్తున్నారు. దీనిని కూడా కార్మిక సంఘాలు తప్పుబడుతున్నాయి. బలవంతంగా వాలంటరీ రిటైర్మెంట్ చేయిస్తున్నారంటూ గతవారం రోజులుగా పేర్కొంటూ తమ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తున్నారు.

ఈ క్రమంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాన్ని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. తాజాగా ఇక్కడకు వెళ్లిన ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు వారికి ధైర్యం చెప్పే ప్రయత్నం చేశారు. తాము ఉక్కు ఫ్యాక్టరీని కాపాడుతామన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మౌనం అర్థం కాక కార్మికులకు ఏం చెప్పాలో అర్థం కాక నాయకులు తలలు పట్టుకుంటున్నారు. పట్టించుకోకపోతే కార్మికులు టిడిపి మీద దుమ్మెత్తిపోస్తారు. టిడిపి నాయకులను రోడ్ల మీదకు కూడా రానవ్వరు. ఇప్పటికే ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన వంద రోజులలో రోడ్లు బాగుచేస్తామన్నారు. ఇప్పుడు మంత్రి అచ్చెన్నాయుడు ఎక్కడికి వెళ్తే అక్కడ రోడ్లు, రోడ్లంటూ నిలదీస్తున్నారు. పెద్ద ఎత్తున



గతంలో (ఫైల్ పోటో)

నిరసన ప్రదర్శనలు చేపడుతున్నారు. ఇదే సమయంలో విశాఖ ఉక్కు పరిశ్రమ అంశం తెరమీదకు వచ్చింది.

ఉత్తరాంధ్ర టిడిపి, జనసేన నాయకులు సమాధానం చెప్పలేక సతమతమౌతున్నారు. ఇదిలా వుంటే బొగ్గును సరఫరా చేయడం లేకపోతే.. నిర్వహణ బాధ్యతలు మాకే అప్పగించాలని కార్మికులు రెండు డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ముందు పెడుతున్నారు. ఈరెండు విధానాలకు కూడా కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కారు తలూపడం లేదు.

ప్రైవేటు పరం చేయడానికే మొగ్గు చూపుతోంది. ఇదే విషయాన్ని కార్మికులు సైతం పల్లా శ్రీనివాసరావుకు చెప్పారు. ఈ రెండు విషయాలు గత జగన్ ప్రభుత్వంలోనూ



తెరమీదికి వచ్చాయని కానీ, ఒక్కదానికి కూడా కేంద్రం




ఒప్పుకోలేదన్నారు. ఈ పరిణామాలతో రాష్ట్రంలోని కూటమి సర్కారుకు ఉక్కు కర్మాగారం ఒక పరీక్షగా మారింది. గత వారంలో కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి నిర్వహించిన సమావేశంలో ప్రైవేటీకరణవైపే మొగ్గు చూపినట్టు తెలుస్తోందని కార్మికులు చెబుతున్నారు.

దీంతో రాష్ట్ర సర్కారు కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నదివారి వాదన.మరోవైపు ఇప్పుడు బీజేపీతోనే టీడీపీ రాజకీయ బంధం పెట్టుకున్న దరిమిలా తమకు అన్యాయం చేస్తుందన్న భావన కూడా వారిలో ఉంది. ఏదేమైనా ఇప్పుడు విశాఖ ఉక్కు వ్యవహారం కూటమి సర్కారుకు పరీక్షగానే మారిందని చెప్పాలి.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

నిర్భయమైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

బుధవారం 18-09-2024 పేజీలు : 8 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 143 రూ॥ 6.00



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

# పాపం నాయకులు స్వేచ్ఛ లేని బతుకులు!

ఎక్స్‌క్లూసివ్ Exclusive








- రాజకీయ చక్రంలో ఇరుక్కుపోతున్న నాయకులు!
- రాజకీయాలలో కొట్టుకుపోతున్న వ్యక్తిగత జీవితాలు!
- ఇరు పార్టీల నేతలకు కరువైన స్వేచ్ఛ!
- పాలక, ప్రతిపక్షాల మధ్య దూరమెందుకు?
- రెండు పార్టీల నేతలు కలవడానికి భయమెందుకు?
- ఇద్దరు నేతలు కలిస్తే ఉలుకెందుకు?
- వైరి పక్షాలంటే వ్యక్తిగత విరోధులా?
- రాజకీయ వైరం పేరుతో నేతలు కలుసుకోవడం ఇబ్బందా?
- ఇరు పార్టీల నేతల కలయిక ప్రమాదమా!
- రాజకీయాలు ఇంతగా దిగజారాలా?
- ఇరు పార్టీల నేతలు కలిస్తే అంత ఉలిక్కిపడాలా?
- గతంలో వున్న సుహృద్భావ వాతావరణం ఎందుకు లేదు!
- ఇంతగా దిగజారిన రాజకీయాలకు కారణం ఎవరు?
- పార్టీల మధ్య సైద్ధాంతికతలు మాయం చేస్తున్నదెవరు?

హైదరాబాద్,నేటిధాత్రి:

ఎక్కడికి వెళ్లాలన్నా ఇబ్బందే...ఎవరితో మాట్లాడాలన్నా కంగారే! ఎవరినైనా నవ్వుతూ పలకరించాలన్నా పలవరింతే...దిక్కులు చూసుకుంటూ శానార్తెలు చెప్పుకోవాల్సిందే...కళ్లతో సైగలు తప్ప నోటితో నవ్వలేరు. నొసటితో ప్రశ్నించలేదు. ఇతర నాయకులు ఎదురుపడితే కింది చూపులే..తప్ప తలెత్తి చూడలేని పరిస్థితి. పేరుకు ఎంత పెద్ద నాయకుడైనా సరే..ఇప్పుడున్న రోజుల్లో ఒళ్లు దగ్గర పెట్టుకొని అడుగులేయాల్సిందే...కళ్లకు గంతలు కట్టుకొని నడవాల్సిందే... పేరుకే వాళ్లు నాయకులు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు. అయితేనేం ఎన్ని వెలుగుల్లో వున్నా, చీకటిని చూసినట్లే నటించాలి. వెలుగులోకి రావాలంటే దిక్కులు చూసుకుంటూ అడుగులేయాలి. కాకపోతే రాజకీయ నాయకుల గుండె గట్టిదే...వయసులో పెద్దవాళ్లయినా, చిన్న వాళ్లయినా, పూట పూటకు గుప్పెడు మందులు మింగాల్సిందే. కాని రాజకీయాలను వదిలిపెట్టేందుకు మనసు ఒప్పదంతే..ఒత్తిళ్లు ఒక లెక్క కాకుండాపోతున్నాయి. ఎంత మానసిక సంఘర్షణ అయినా సరే పట్టించుకున్నట్లు కనిపించరు. కోపాన్ని అణుచుకుంటూ, లేని నవ్వులు పులుముకుంటూ వుండాల్సిందే. పక్కన కూర్చున్న నాయకుడు తమ పార్టీ నాయకుడైనా పక్క చూపులు చూడాలంటే ఇబ్బందే...ఏ కెమెరా ఎక్కడి నుంచి వీడియా తీస్తుందో అని బిక్కుబిక్కుమంటూ కూర్చోవాల్సిందే...బిగ్గరగా నవ్వినా..ఎందుకు నవ్వినట్లు వార్తలు వస్తాయి. మౌనంగా కూర్చుంటే అలకెందుకు అన్న ప్రశ్నలు వినిపిస్తాయి. అదో విచిత్రమైన పరిస్థితి. తినే తిండి దగ్గర నుంచి మొదలు తాగే నీటి దాకా స్వేచ్ఛ లేదు. పది మందిలో కూర్చొని ఒక్క బుక్క ఎక్కువ తిన్నా జనం సొమ్ము ఇలా తింటున్నారంటారు. ఒక వేళ చాటుకు తిన్నా, దాచుకు తింటున్నారంటారు. కార్యకర్తలతో కలిసి వుండకపోతే కలుపుపోరంటారు..ఇలా నాయకులు చేసే ప్రతి పని తప్పుగానే మారుతుంది. అందుకే పది మందిలో నాయకుడు కూర్చున్నప్పుడు కలిసి భోంచేయాల్సి వచ్చినప్పుడు ఒక్కొ మెతుకు లెక్కపెట్టుకుంటూ తినాల్సిందే.. ఎక్కువ తింటే మెక్కండి? అంటారు. తక్కువ తింటే ఒంటి నిండా నాయకుడికి రోగాలే అంటారు. బాటిల్‌లో నీళ్లు తాగితే, జనం సొమ్ము తాగేస్తున్నారంటారు. ప్రతి క్షణాన్ని అనుమానించుకుంటూనే గడపాలి. అవసరం లేని వివాదాలు నెత్తినపడేసుకుంటారు. ప్రజల్లోకి వస్తే ఒక తంటా...రాకపోతే మరో తంటా...! ప్రతి నిమిషం ఉరుకులు పరుగులు, పక్కవారిని పలకరించాంటే భయాలు. ఏం బతుకులాయేరా? అని నిరంతరం మధనపడే పరిస్థితి తెచ్చుకుంటున్నారు.

క్షణం కళ్లు మూసుకుంటే బట్ట కాల్చి మీదేస్తారు. రాత్రి నిద్ర పోయినా నిద్రరాదు. తెల్లారితే ఏ ఉపద్రవం ముంచుకొస్తుందో అన్న భయంతో నిద్ర కూడా పట్టదు. అటు కుటుంబం, ఇటు రాజకీయం నాయకులు మద్దెల దరువైపోయింది. ఎవరితో మాట్లాడకపోయినా ఇబ్బందే...మాట్లాడినా కష్టమే!! రాజకీయం చట్రంలో ఇరుక్కున్న స్వేచ్ఛలేని బతుకులు..నాయకుల జీవితాలు. రాజకీయ చట్రంలో ఇరుక్కుపోయిన వారు, తమ వ్యక్తిగత జీవితాలు ఎంతో కోల్పోతున్నారు. పైకి మాత్రం హంగూ, ఆర్భాటం వున్నా, కనీసం తమ పిల్లలతో కూడా సమయం గడిపే తీరిక లేకుండాపోతోంది. రాజకీయ జీవితాల్లో వ్యక్తిగత స్వేచ్ఛలు కొట్టుకుపోతున్నాయి. ఒకప్పుడు ఏ నాయకుడి ఇంట్లో శుభకార్యం జరిగినా ఆ పార్టీ, ఈ పార్టీ అన్న తేడా లేకుండా ఆహ్వానం పలుకుతూ వుండేవారు. అందరూ అలాంటి సందర్భాలలో హాయిగా నవ్వుతూ కనిపించేవారు. కలిసి భోజనాలు చేసేవారు. వారి వ్యక్తిగత ఇష్టాయిష్టాలను పంచుకునేవారు. ఇక ఉమ్మడి రాష్ట్రంలో ప్రతి బడ్జెట్ సమావేశాల తర్వాత అట్టహాసంగా ఆటల పోటీలు నిర్వహించేవారు. ఎమ్మెల్యే, మంత్రులు, మీడియా కలిసి గేమ్స్ అడుతుండేవారు. బడ్జెట్ సమావేశాల చివరి రోజున జూబ్లీహాల్‌లో పాలక, ప్రతిపక్ష నాయకులతో కలిసి విందు ఏర్పాటు చేసుకునేవారు. ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేతలు పక్క పక్కన కూర్చొని ఆహ్లాదకరమైన వాతారణం కనిపించేలా చేసేవారు. కాని ఇప్పుడు పొరపాటున ఏ నాయకుడైనా తన ఇంట్లో శుభ కార్యానికి ఇతర పార్టీల నాయకులకు శుభలేఖలు ఇచ్చినా, ఏ పార్టీ నాయకులు ఎప్పుడు వస్తున్నారు? వారు ఎప్పుడు వెళ్లిపోతున్నారు? ఆ విషయాలన్నీ తెలుసుకొని శుభకార్యాలకు హజరౌతున్నారు. ఇతర పార్టీల నేతల ముఖాలు చూసుకునేందుకు ఇష్టపడడం లేదు. ఇదిలా వుంటే నాయకుల కుటుంబాలలో జరిగిన విషాదాలకు కూడా వెళ్లి పరామర్శించలేకపోతున్నారు. కనీసం ఫోన్‌లలో కూడ విచారం వ్యక్తం చేసుకునే పరిస్థితులు లేకుండాపోతున్నాయి. ఆ ఈటెల రాజేందర్ తండ్రి చనిపోయినప్పుడు ఆయనను పరామర్శించేందుకు ఎవరూ వెళ్లలేదు. ఇక వేళ వెళ్లే తమ రాజకీయ భవిష్యత్తు ఏమౌతుందో అని భయపడాల్సి వచ్చింది. ఇటీవల భువనగిరికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి చనిపోయినప్పుడు పరామర్శించడానికి వెళ్లిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని బిఆర్‌ఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. ఇలా నాయకుల స్వేచ్ఛను హరించే పరిస్థితి పరాకాష్టకు చేరింది. నాయకుల మధ్య ఎలాంటి రాజకీయ సైద్ధాంతిక విబేధాలున్నా, నాయకుల కుటుంబాలలో విషాదాలు చోటు చేసుకున్న తరుణంలో కూడా వారిని పరామర్శించే పరిస్థితి లేకుండాపోతోంది.

ఎందుకిలా తమ జీవితాలు మారుతున్నాయన్న ఆలోచన కూడా నాయకులు చేయలేకపోతున్నారు. అయితే గతంలో కూడా నాయకుల పరిస్థితి ఇలాగే వుండేదా? అంటే లేదనే సమాదానం వినిపిస్తుంది. ఒకప్పుడు నాయకులు ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేసేవారు. తర్వాత వారి వారి వ్యక్తిగత జీవితాలైనా, రాజకీయ జీవితాలైనా స్వేచ్ఛగా బతికేవారు. రాను రాను పార్టీ పిరాయింపుల మొదలై నుంచి నాయకుల స్వేచ్ఛ పూర్తిగా హరించబడింది. ఇవి జాతీయ రాజకీయాల నుంచి మొదలు, అన్ని రాష్ట్రాలలోనూ ఇదే పరిస్ధితి వచ్చేసింది. దీనంతటికీ నాయకుల వ్యవహారశైలితోపాటు, మీడియా పెరుగుదల కూడా ఒక ప్రధానకారణం. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ మీడియా వచ్చిన తొలి దశల్లో నాయకులు నిత్యం ప్రజల్లో వున్న వీడియోలు చూసి ఎంతో సంబరపడేవారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమ సమయంలో అటు ఉద్యమకారులైనా, నాటి పాలకపక్షాలైనా సరే వారి వారి అభిప్రాయలను వెల్లడించి తాము ప్రజల్లోనే వున్నామన్న సంకేతాలు పంపుతూ వుండేవారు. ఏ ఎలక్ట్రానిక్ మీడియా కోసం నాయకులు పాకులాడారో..అదే ఎలక్ట్రానిక్ మీడియా మూలంగా తీవ్రంగా నష్టపోయే పరిస్దితి వచ్చింది. ఇటీవల వచ్చిన సోషల్ మీడియా మూలంగా నాయకులు క్షణక్షణం భయపడాల్సివస్తుంది. ఒకప్పుడు పార్టీ నాయకులు ఆ పార్టీ సిద్ధాంతాలు కట్టుబడి మాత్రమే పనిచేసేవారు. ప్రతిపక్షంలో పదేళ్లైనా సరే అదే పార్టీలో వుంటూ ప్రజలకు సేవ చేసేవారు. ఓడినా, గెలిచినా అదే పార్టీలో వుండేవారు. ఆయా పార్టీలలో తీవ్ర స్ధాయిలో అన్యాయం జరిగితే తప్ప, రాజీనామాలు చేసి, ఇతర పార్టీలలోకి వెళ్లేవారు. అంతే కాని ఎమ్మెల్యేలుగా గెలిచిన తర్వాత కండువాలు మార్చుకునేవారు కాదు. ప్రజల కోరిక మేరకంటూ, అనుచరలు ఒత్తిడి వల్ల అంటూ పార్టీ కండువాలు మార్చేవారు కాదు. పైగా ఇప్పటిలాగా పచ్చి అబద్దాలను నిజం చేయాలని ప్రయత్నించేవారు కాదు. నియోజకవర్గ అభివృద్ధి కోసమంటూ పార్టీలు మారే నాయకులు చెప్పడం శుద్ధ అబద్ధమని అందరికీ తెలుసు. ఇలా నీతి మాలిన రాజకీయాలు ఆనాడు చేసేవారు కాదు. ప్రతిపక్షంలో వున్నప్పుడు పార్టీ అదికారంలోకి వచ్చే దాక పోరాటం చేసేవారు. ప్రజలకు అండగా నిలిచేవారు. పాలకపక్షం మెడలు వంచి, నిధులు తెచ్చి, నిజాయితీ ప్రజా సేవ చేసేవారు. కాని కాలం మారింది. ఏ పార్టీలో గెలిచానా సరే అధికార ఎర్టీలోకి వెళ్లడం అలవాటు చేసుకున్నారు. దాంతో ప్రజలు కూడా గెలిపించడమే మన పని అనుకుంటున్నారు. తప్ప పార్టీలు మారిన వారిని నిలదీయడం లేదు. వారినే మళ్లీ మళ్లీ ఎన్నుకుంటున్నారు. దాంతో నాయకులు కూడా పార్టీలు మారినా తప్పేం లేదనుకుంటున్నారు. మారుతున్నారు..తర్వాత ఎవరి మొహం ఎవరూ చూడకుండా బతికేస్తున్నారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి 20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
18-09-2024 బుధవారం

## జాతీయ జెండా ఆవిష్కరించిన పాక్స్ చైర్మన్...




**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
పాక్స్ చైర్మన్ బండి దేవదాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు సిరిసిల్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయం ముందు ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి డైరెక్టర్లు వెన్నమనేని శ్రీధర్ రావు సత్తు వెంకట్ రెడ్డి గడిల సురేష్ సీఈవో బుర్ర నరేష్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా "ప్రజాపాలన" దినోత్సవ వేడుకలు

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న ప్రజా పాలన దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసి ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బందిచే స్వచ్ఛతాహి సేవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ



కార్యక్రమంలో మునిసిపాలిటీ కమిషనర్ మురళీకృష్ణ, మేనేజర్ డి స్వామి, రెవెన్యూ అధికారి సతీష్, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, కౌన్సిలర్లు, ఆర్పీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పాలన దినోత్సవంలో పాల్గొన్న వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్, నేటిధాత్రి:**
హైదరాబాదులోని గాంధీభవన్లో మంగళవారం జరిగిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంలో భాగంగా పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఇతర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ ముఖ్య నేతలతో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు పాల్గొన్నారు. ఈసందర్భంగా రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపుతూ, ప్రజా పాలన, పారదర్శక పాలనతో సమాజంలో అన్ని వర్గాలకు



స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. సోనియా గాంధీ కృషితోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రభాగాన ఉంచేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అన్నింటినీ నెరవేర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని తెలిపారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ స్ఫూర్తితో నిరంతరం ప్రజా శ్రేయసే లక్ష్యంగా అవిశ్రాంతంగా పాటుపడుతున్న తెలంగాణ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని వెలిచాల రాజేందర్ రావు కోరారు.



# తెలంగాణ విమోచన దినోత్సవం

**హైదరాబాద్ సంస్థాన విమోచనంలో కమ్యూనిస్టుల నిజస్వరూపం**

డెస్క్, నేటిధాత్రి :
భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో అత్యంత ప్రధానమైన రెండు ఘట్టాల్లో కమ్యూనిస్టులు, ప్రపంచ కమ్యూనిజం ప్రయోజనాల రక్షణ పేరుతో దేశ ప్రయోజనాలను పణంగా పెట్టి ఉద్యమానికి వెన్నుపోటు పొడిచారు. ఒకటి, 1942లో క్విట్ ఇండియా పోరాటంలో, రెండోది నిజాంకు వ్యతిరేకంగా జరిగిన హైదరాబాద్ సంస్థాన విముక్తి పోరాటంలో..! నిజాం వ్యతిరేక పోరాటమంటేనే కమ్యూనిస్టులు సాగించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంగా కొంతమంది చరిత్రను వక్రీకరించి ఊదరగొట్టారు. పటేల్ ముందు నిజాం తలొగ్గడం, రజాకార్లు తోక ముడవడమే సాయుధ పోరాటానికి లక్ష్యమైతే, రజాకార్ల దురాగతాలకు చరమగీతం పాడిన 1948 సెప్టెంబర్ 17 రోజున కమ్యూనిస్టుల పోరాటం ఎందుకు ముగియలేదు?
నా డు అన్ని పార్టీలతో కలిసి హిందూ భావజాలంతో ఏర్పడ్డ ఆంధ్రమహాసభలో చొరబడి కేవలం 11వ, 12వ ఆంధ్ర మహాసభ నాయకత్వాన్ని చేజిక్కించుకొని సాగించిన పోరునంతా తమ ఖాతాలో వేసుకోవడానికి కమ్యూనిస్టులు విఫలయత్నం చేశారు.. చేస్తూనే ఉన్నారు. నిజాం వ్యతిరేక పోరాటం ముసుగులో 'ఆపరేషన్ పోలో' ప్రారంభమవుతుందనగా నిరంకుశ నిజాంకు మోకరిల్లి రజాకార్లతో ఆయుధాలు పంచుకొని, తెలంగాణ ప్రజల్ని విముక్తుల్ని చేసి నిజాం మెడలు వంచడానికి వచ్చిన భారత భద్రతాదళాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం సాగించారు. 1948 మే 4న కమ్యూనిస్టు పార్టీ నిజాం రజాకార్లతో కుమ్మక్కై 'స్వతంత్ర భారత ప్రభుత్వం భూస్వామ్య బూర్జువా ప్రభుత్వమని, ఆ ప్రభుత్వ దళాలను హైదరాబాద్ సంస్థానానికి రానివ్వొద్దు' అని ప్రకటనలు గుప్పించారు కమ్యూనిస్టులు.

### కాంగ్రెస్ పతాకంతోపాటు ఎర్ర జెండా..

1940లో హైదరాబాద్ కమ్యూనిస్టులు కలిసి 'కామ్రేడ్స్ అసోసియేషన్'ను స్థాపించారు. మొదట కమ్యూనిస్టులు కాంగ్రెస్?లోనే ఉండి తమ కార్యకలాపాలు సాగించారు. తొలుత కాంగ్రెస్ సత్యాగ్రహంలో పాల్గొని 'ఆంధ్రమహాసభ'లు నిర్వహించినవారిలో రావి నారాయణరెడ్డి ఒకరు. 1944వ సంవత్సరంలో భువనగిరిలో జరిగిన సమావేశంలో నారాయణరెడ్డి నేతృత్వంలో కమ్యూనిస్టులు ఆంధ్రమహాసభను తమ వశం చేసుకున్నారు.

### రజాకార్ సైన్యాన్ని ప్రజాసైన్యంగా..

1948లో అఖిల భారత కమ్యూనిస్టు పార్టీ మహాసభ కలకత్తాలో జరిగింది. అప్పటికే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించింది. నెహ్రూ ప్రధానమంత్రిగా కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. నెహ్రూ ప్రభుత్వం భారతీయ పెట్టుబడిదారులదనీ, సంస్థానాలను అందులో చేర్చుకోవడానికి ఒత్తిడి చేసే అధికారం యూనియన్ ప్రభుత్వానికి లేదనే ఒక నూతన సిద్ధాంతాన్ని కలకత్తా మహాసభలో కమ్యూనిస్టు పార్టీ వారు ప్రతిపాదించారు. అప్పటినుంచి కమ్యూనిస్టుల వైఖరిలో మార్పు వచ్చింది. రజాకార్ సైన్యాన్ని ప్రజాసైన్యంగా వర్ణించడం ప్రారంభించారు. దీని ఫలితంగా మగ్దూం మొహియుద్దీన్, మరో ఐదుగురు కమ్యూనిస్టు నాయకులపై ఉన్న వారంట్లను నిజాం ప్రభుత్వం రద్దుచేసింది. కమ్యూనిస్టు పార్టీ మీద ఉన్న నిషేధాన్ని కూడా ఎత్తివేశారు.

### కమ్యూనిస్టులు రజాకార్లతో కుమ్మక్కై..

కొత్తగా స్వతంత్రమైన ప్రతిదేశంలోనూ అది స్థిరపడకముందే, సాయుధ తిరుగుబాటు ద్వారా ఆ దేశ ప్రభుత్వాన్ని స్వాధీనం చేసుకోవడానికి కృషిచేయడం కమ్యూనిస్టుల వ్యూహం. అందుకోసం ఎవరితోనైనా చేతులు కలపడానికి వారు సిద్ధమే. ఇండోనేసియా స్వతంత్రమైన తొలిరోజుల్లో దారుల్ - ఇస్లాం అనే మతసంస్థతో కలిసి కమ్యూనిస్టులు తిరుగుబాటు చేశారు. భారతదేశంలో హైదరాబాద్? సంస్థానంలోని రజాకార్లతో కలసి ఈ విధానాన్నే అనుసరించేందుకు ప్రయత్నించారు. 1948లో భారత స్వాతంత్ర్య సంగ్రామపు తుదిపోరాట ఘట్టం జరుగుతున్నప్పుడు కమ్యూనిస్టులు మధ్యయుగపు ఫ్యూడల్ నిజాం ఫాసిస్టు తత్వంతో పాటు, మతోన్మాదులైన రజాకార్లతో కుమ్మక్కై 'స్వతంత్ర హైదరాబాద్' నినాదాన్ని బలపరిచారు. దీని పర్యవసానంగానే కమ్యూనిస్టులు నిజాం ప్రభుత్వం నుంచి ఎంతో సహాయం పొందగలిగారు.

### రజాకార్ల దమనకాండ ..

మరోవైపు రజాకార్లు నిజాం ప్రోత్సాహంతో 1926లోనే మజ్లిస్- ఎ- ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సంస్థను స్థాపించారు. ఖాసిం రజ్వీ నాయకత్వంలో నిజాం నిరంకుశ భూస్వామ్య వలస పాలనను కొనసాగించడం ఈ సంస్థ ముఖ్యోద్దేశం. 1946లో ఈ సంస్థ 'రజాకార్ దళం' పేరుతో సైనికదళాన్ని పోలిన సాయుధ దళాన్ని నెలకొల్పుకున్నది. ఈ రజాకార్లకు ఆయుధాలు, మందుగుండు సామగ్రి, వాహనాలు, సైనిక దళాలకుండే అనేక సదుపాయాలను నిజాం ప్రభుత్వం కల్పించింది. ఈ దళం భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా, విషప్రచారం సాగించేవారు. 1948లో ఖాసిం రజ్వీ నేతృత్వంలో హైదరాబాద్ రాజ్యాన్ని ఇస్లాం రాజ్యంగా మార్చడానికి మారణకాండ సృష్టించాడు. ఇదే లక్ష్యంతో 50 వేల మంది రజాకార్లను తయారు చేశాడు. రజాకార్లు, పోలీసులతో, కమ్యూనిస్టులకు ఘర్షణలు జరిగాయి. బలవంతంగా మతమార్పిడులకు లొంగని వందలమంది సామూహికంగా బలయ్యారు.

### 'పోలీసు చర్య'..

హైదరాబాద్ సంస్థాన ప్రజలు మరింత అరాచకానికి, అత్యాచారాలకు గురికాకుండా నివారించేందుకు సైన్యాలను హైదరాబాద్ కు పంపించాలని భారత ప్రభుత్వం 1948 సెప్టెంబరు 9వ తేదీన నిర్ణయించింది. సెప్టెంబరు 13వ తేదీ సోమవారం నాడు భారత సైన్యాలు హైదరాబాద్? సంస్థానం మీద పోలీసు చర్య ప్రారంభించాయి. మేజర్ జనరల్ జె. ఎస్. చౌధరి దీనికి నాయకత్వం వహించారు. ప్రధానమైన సైనిక దళాలు షోలాపూర్ హైదరాబాద్? రోడ్డుమార్గాన రాష్ట్ర సరిహద్దుల్లోకి ప్రవేశించగా, విజయవాడ- - హైదరాబాద్? రోడ్డు ద్వారా అనుబంధ దళాలు ప్రవేశించాయి. గవర్నర్ జనరల్ సి. రాజగోపాలాచారి మాత్రం దీనిని కేవలం 'పోలీసు చర్య'గా అభివర్ణించారు.

### నిజాం లొంగుబాటు..

'పోలీసు చర్య' ప్రారంభం కాగానే హైదరాబాద్?లోని భారత ఏజెంటు జనరల్ కేఎం మున్షీని గృహ నిర్బంధానికి గురిచేశారు. హైదరాబాద్? సైన్యాలు మొదటి రెండురోజులు భారత సైన్యాలను స్వల్పంగా ఎదిరించాయి. ఆ తర్వాత హైదరాబాద్? సైన్యం పారిపోవడం ప్రారంభమైంది. సెప్టెంబరు 17వ తేదీన తాను యుద్ధవిరమణ చేస్తున్నట్లూ, రజాకార్? దళాన్ని రద్దుచేస్తున్నట్లూ నిజాం భారత ప్రభుత్వానికి కేఎం మున్షీ ద్వారా కబురు పంపారు. ఆ తర్వాత, మధ్యాహ్నం హైదరాబాద్? సైన్యాధిపతి (కమాండర్- ఇన్- ఛీఫ్?) ప్రిన్స్ అజంజా లాంఛనంగా అసఫ్ జాహీ పతాకాన్ని దింపివేసి లొంగిపోయినట్లు ప్రకటించారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**చిట్యాల, నేటిధాత్రి :**
చిట్యాల మండల కేంద్రం మార్కెట్ యార్డు ఆవరణలో జెండా ఆవిష్కరించిన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలందరికీ సమాంతర పరిపాలన అందించడం కోసమై బడుగు బలహీన పేద వర్గాలకు సంక్షేమ ఫలాలను అందించే దిశగా ఏర్పాటుచేసిన ప్రజా పాలన కార్యక్రమమును ప్రారంభించడం జరిగింది. దానిని పురస్కరించుకొని రాష్ట్రంలోని అన్నిజిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ కార్యాలయలన్నిటిలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసి ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టినారు ఈ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం రైతుల కోసం రైతు కూలీల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి ప్రజలందరినీ ఆదుకునే దిశగా ఇచ్చినా హామీలను అమలుచేస్తూ ముందుకు సాగుతున్నది రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి రైతునే రాజుగా చేయుటకు అనేక కార్యక్రమాలు తీసుకొస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ




సంక్షేమ పథకాలుఫలాలు అందుతాయని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతిలి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్యలి, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య, ఓబీసీ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ , టౌన్ అధ్యక్షులుబుర్ర లక్ష్మణ్ గౌడ్, రైతు నాయకులు శివరామకృష్ణ, డాక్టర్ కిషన్ శ్రీను ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ మండల అధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మటిక రవీందర్, చిన్నం చందర్, ఓ నపాకల లింగన్న , పింగిలి సతీష్ రెడ్డి ,కిరణ్ రావు, మెరుగు లక్ష్మి , కనుమరుగుల సంపత్ , నల్లబెల్లి విజేందర్ రాజు నాయక్, మార్కెట్ సూపర్వైజర్ ఆడేపు రాజేందర్ , ఆరెపల్లి మల్లయ్య, గుండ రవీందర్ , మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## అపరాధ రుసుంతో అడ్మిషన్స్ లోకి చివరి తేదీ 30 సెప్టెంబర్

**- కె.దేవానంద్ కరెస్పాండంట్**

**చొప్పదండి, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రంలోని ఎక్సలెంట్ హై స్కూల్ లో ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ అపరాధ రుసుంతో అడ్మిషన్స్ జరుగుచున్నవి అని స్కూల్ కరెస్పాండంట్ కే.దేవానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి, ఇంటర్ చదవలేకపోయామని బాధపడుతున్న వారికీ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ ప్రవేశల కోసం అదనపు రుసుముతో అడ్మిషన్లు ఈనెల 30 వరకు జరుగుచున్నాయని తెలిపారు. ఈకార్యక్రమం చదువుకునే వారికీ మంచి సువర్ణ అవకాశం కల్పించబడిందని తెలిపారు. పూర్తి సమాచారం కోసం ఎక్సలెంట్ హై స్కూల్ 9848947288, 9652608597 నంబర్ లను సంప్రదించాలని



కోరారు. ఈకార్యక్రమంలో కోఆర్డినేటర్ భక్తు విజయ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గన్నుక్లలో విద్యుత్ దీపాలు లేకుండా గణపతుల ఊరేగింపులు

**నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు**

**వీణవంక, (కరీంనగర్ జిల్లా), నేటిధాత్రి:**
వీణవంక మండల పరిధిలోని గన్నుకుల గ్రామంలో సోమ వారం గణపతుల ఊరేగింపు ఉత్సవా లను భక్తులు గ్రామంలో వీధి దీపాలు లేక చీకట్లో చేసుకోవాల్సి వచ్చిందని, భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ పాలనతో గ్రామంలో అభివృద్ధి కుంటుపడిందని, కనీసం విద్యుత్ దీపాలు పండుగ పూట లేకపోవడం ఏంటని, భక్తులు ఆగ్రహానికి లోనవుతున్నారు. గణపతి ఉత్సవాల వేళ వీధి లైట్లు లేకపోవడం



దౌర్భాగ్య పరిస్థితులు ఉన్నాయని, తీవ్ర అసహనానికి లోనవుతున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, మండల అధికారులు గ్రామంలో వెంటనే వీధిలైట్లను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో జాతీయ జెండా ఎగరవేసిన డాక్టర్ అఖిల



**చిట్యాల, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని హాస్పిటల్లో డ్యూటీ డాక్టర్ అఖిల జాతీయ జెండాను ఎగురవేశారు ,ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు మండల అధ్యక్షులు ప్రవీణ్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ రాచరిక పాల నుండి విముక్తి చేసుకున్నామని అలాంటిది ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17వ తారీఖున తెలంగాణ విమోచన జరుపుకుంటున్నామని తెలంగాణ వచ్చిన తర్వాత గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఇప్పుడు మన కాంగ్రెస్ పార్టీ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ప్రజా పరిపాలన పెట్టి తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుకోవాలని ఆయన తెలిపారు ఇది కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని తెలుపుతూ మన రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రజల కోసం పనిచేస్తుందని తెలుపుతూఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ పట్టణ అధ్యక్షులు నరసింగం గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మచ్చ శ్రీనివాస్ లింగాల భూపతి మాజీ ఎంపిటిసి రాము పెద్దూరి తిరుపతి చుక్క శేఖర్ పొన్నాల పరశురాం మల్లేశం నరేష్ మాజీ సర్పంచ్ లక్ష్మణ్ శేఖర్ కర్ణాకర్ మండలం మైనార్టీ అధ్యక్షుడు హమీద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం




**యాదాద్రి భువనగిరి, నేటిదాత్రి :**
చౌటుప్పల్:తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మండల ప్రజా పరిషత్ చౌటుప్పల్ కార్యాలయ ఆవరణలో శ్రీ. పి రవీందర్ ప్రత్యేక అధికారి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. కార్యక్రమంలో ఎంపీ ఓ అంజి రెడ్డి పర్యవేక్షకులు విజయ్ కుమార్, ఏపీవో మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## జర్నలిస్టుల హెల్త్ కమిటీ సభ్యుడిగా శ్యామల శ్రీనివాస్ ఎన్నిక

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్ర టీయూడబ్ల్యూజే ఐజేయు ఎగ్జిక్యూటివ్ మీటింగ్లో టి యు డబ్ల్యూ జె ఐజెయూ రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు విరహత్ అలీ , రామ్ నారాయణ లు కలిసి తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల హెల్త్ కమిటీ సభ్యులుగా సామల శ్రీనివాస్ ను ఎన్నుకున్నట్లు భూపాలపల్లి టియు డబ్ల్యూ జే ఐజేయు జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్ లు తెలిపారు . గతంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్గా సేవలందిస్తున్నందుకు గుర్తించి రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టుల ఆరోగ్యం పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్న యూనియన్ టియుడబ్ల్యూజే ఐజేయూ యూనియన్ .తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టుల హెల్త్ సమస్యలపై ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ వారికి సేవలు చేసే విధంగా ఈ యొక్క హెల్త్




కమిటీ పనిచేస్తుందని అధ్యక్ష కార్యదర్శులు విరహత్ అలీ,రామ్ నారాయణ అన్నారు. నా ఎన్నిక సహకరించిన జిల్లా అధ్యక్ష కార్యదర్శుల క్యాతం సతీష్ కుమార్ శామంతుల శ్యామ్ కుమార్ కు భూపాలపల్లి జిల్లా శాఖకు సామల శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## పండ్లు పంపిణి చేసిన బీజేపీ నాయకులు

**రామడుగు, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేట బీజేపీ గ్రామశాఖ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ 74వ జన్మదినం సందర్భంగా గుండి గోపాలరావుపేట ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మోడీ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఇంకా మరెన్నో చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి వైద్యురాలు గ్రీష్మనియా, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పోచంపెల్లి నరేష్, మండల



ఉపాధ్యక్షులు కళ్లెం శివ, యువమోర్చా మండల ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాస్, బూత్ కమిటీ అధ్యక్షులు పల్లపు చిరంజీవి, రేండ్ల తిరుపతి, ఎగుర్ల రవి, ఏగోలపు అనిల్, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మానవసేవయే మాధవ సేవ




**జమ్మికుంట (కరీంనగర్ జిల్లా), నేటిధాత్రి :** వోడితల కుటుంబ సభ్యులు ఆశ్రమానికి అండగా ఉంటామని మాజీ రాజ్యసభ సభ్యులు వోడితల రాజేశ్వరరావు సతీమణి శారదా దేవి వర్థంతి సందర్భంగా సాయి మానసిక దివ్యాంగుల పాఠశాలలో విద్యార్థులందరికీ అన్నదానం కార్యక్రమంతో పాటుగా పండ్లు, స్వీట్స్, అప్పడం, మజ్జిగ, తదితర అన్ని పదార్థాలు పంపిణీ చేసిన సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఆటోనగర్ యూనియన్ ప్రెసిడెంట్ పరంకుశం కృష్ణ స్వామి దంపతులు, డాక్టర్ బుచ్చిబాబు, సంతోష్, ప్రముఖ వ్యాపారవేత్త ముక్క బాబాన్నతో పాటు పాఠశాల వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు, ఆశ్రమ సిబ్బంది పిల్లల తల్లిదండ్రులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ అభివృద్ధికి చేయూతనిస్తున్న వోడితల శ్రీనివాస రావు హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు ఆశ్రమ వ్యవస్థాపకులు బుచ్చి రాములు తెలియజేశారు.

# ఉద్యోగులను వేధిస్తే సహించేది లేదు




**హన్మకొండ, నేటిధాత్రి :** కాకతీయ యూనివర్సిటీలో పనిచేస్తున్న దళిత కులానికి చెందిన మహిళా ప్రొఫెసర్ మరియు తెలుగు విభాగ అధిపతి హెచ్ ఓ డి తెలుగు డాక్టర్ అతురి జ్యోతి గత కొద్ది రోజులుగా వేధింపులకు గురి అవుతూ వస్తుంది.

తెలుగు శాఖలో కాంట్రాక్టు పనిచేస్తూ, కాంట్రాక్టు లెక్చరర్ల అసోసియేషన్ కు నాయకత్వం వహిస్తున్న వ్యక్తి శ్రీధర్ కుమార్ లోధ్ , కర్రీ సదాశివుడు మరి కొంతమంది ఆమెను వేధిస్తూ ఉన్నారు. ఈ విషయాన్ని, నాగర్ కర్నూల్ జోన్ బి1నాయకుడు కంటే శివప్రసాద్ చొరవతో డాక్టర్ జ్యోతి బి ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. వెంటనే, రాష్ట్ర అధ్యక్షులు స్పందిస్తూ నేడు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శనిగరపు రాజు నేతృత్వంలో కొంతమంది నాయకులను యూనివర్సిటీకి పంపించడం జరిగింది. వారి సమక్షంలోనే, యూనివర్సిటీ ఎస్సీ అధ్యాపకుల, మహిళా అధ్యాపకుల నేతృత్వంలో శ్రీధర్ కుమార్ లోధ్ చేత క్షమాపణ చెప్పించడం మరియు మరొకసారి ఇలాంటి వేధింపులకు పాల్పడకుండా ఉండేవిధంగా ఒక ప్రమాణ పత్రం కూడా శ్రీధర్ కుమార్ లోద్ చేత రాయించి డాక్టర్ జ్యోతి కి ఇవ్వడం జరిగింది.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**గంగాధర, నేటిధాత్రి :** గంగాధర మండలంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు సింగిల్ విండో చైర్మన్ దూలం బాలా గౌడ్, తాసిల్దార్ అనుపమ, ఎంపీఓ జనార్ధన్ రెడ్డి, ఎస్సై నరేందర్ రెడ్డి, ఏవో శ్రీనివాస్, సిడిపిఓ కస్తూరి వారి వారి కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు మరియు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయా గ్రామ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**నేటిధాత్రి, కథలాపూర్ :** పూలమాలలువేసి సంఘం ఆధ్వర్యంలో కథలాపూర్ మండల కేంద్రంలో మంగళవారం రోజున సకల సృష్టికి ఆదిగురువు విశ్వకర్మ భగవాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా. విశ్వకర్మ , పూలమాలలు వేసి పూజించారు. దేవతలచే పూజలందుకున్న విశ్వకర్మ చేతివృత్తులకు ఆద్యుడని, సైన్స్ ఎంతగా అభివృద్ధి చెందినప్పటికి విశ్వకర్మ వేసిన బీజమే దిన దిన అభివృద్ధి చెందుతున్నదన్నారు. విశ్వబ్రాహ్మణ సోదరులు ఐకమత్యంతో ముందుకు సాగాలని కోరారు. ఈరోజే కార్మిక దినోత్సవంగా జరపడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కంటే సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, ఆంజనేయులు,లక్ష్మణ్ చారి,సంతోష్, శివ,లతీశ్, గాంధారి శ్రీనివాస్, శేఖర్,నరేష్ పాల్గొన్నారు.

# అతిగా మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులు అరెస్ట్

## రెండు రోజులు సమాజ సేవ చేయాలని శిక్ష విధించిన కోర్టు

**హనుమకొండ, నేటిధాత్రి (న్యాయ విభాగం):-** వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు కాజిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా, (05) వ్యక్తులు అతిగా మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు కాజీపేట ట్రాఫిక్ పోలీసులు వారిని పట్టుకొని తనిఖీ చేసి పరీక్షలు నిర్వహించగా వారు అతిగా మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో, ఆ ఐదుగురు వ్యక్తులైన 1. మేకల సుమన్, 2. భూక్యా రాజు, 3. నాగరపు ఫరూక్ , 4. కొత్తపల్లి యాదగిరి, మరియు 5. పెరికాల జనార్ధన్‌లు అనే వారిని మంగళవారం రోజున సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కె. విద్యాసాగర్ రావు గారి ఎదుట కాజీపేట ట్రాఫిక్ పోలీస్ కోర్టు కానిస్టేబుల్ బి. కుమార్ హాజరు పరచగా, వారు సేవించిన మద్యం రిపోర్టును పరిశీలించిన న్యాయమూర్తి అతిగా మద్యం సేవించి వాహనం నడపడాన్ని నేరంగా పరిగణిస్తూపై (05) వ్యక్తులను రెండు రోజులు సమాజ సేవ చేయవల సిందిగా తీర్పు ఇవ్వడంతో, తీర్పును అనుసరించి స్థానిక కాజీపేట తహసిల్దార్ ముందు హాజరు పరచనైనది.

# సెప్టెంబర్ -17 తెలంగాణ విద్రోహ దినంగా పాటిద్దాం

➢పోరాడుదాం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల ఆశయాల కోసం. ➢ఆపరేషన్ పోలో ఒక బూటకపు చర్య.




**కేయూ క్యాంపస్, నేటిధాత్రి :** భూమి భుక్తి విముక్తి కోసం, దున్నే వాడిదే భూమి అనే నినాదంతో ఆనాడు తెలంగాణ ప్రజలు ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్, ఆయన సైన్యం అయిన రజాకార్లకు వ్యతిరేకంగా నడిపిన సాయుధ రైతాంగా పోరాటంలో అమరులైన వారి త్యాగాలను స్మరిస్తూ డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సంఘ రాష్ట్ర కన్వీనర్ శ్రావణ్, గణేష్‌లు హాజరై మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తి కోసం ఆనాడు ప్రజలు నిజాం సైన్యం ఐన రజాకార్లతో పాటు భూస్వాములు, పెత్తందారులు, జగిర్ధారులకు వ్యతిరేకంగా ఉవ్వెత్తున సాగుతున్న సాయుధ పోరాటం క్రమంగా తెలంగాణ ప్రాంతమంతా వ్యాపిస్తున్న తరుణంలో ఈ పోరాటానికి కమ్యూనిస్టులు తోడై వేలది గ్రామాలను వెట్టి చాకిరీ నుండి విముక్తి చేసి, పది లక్షల భూములను ప్రజలకు పంచారన్నారు. అలాగే సాగుతున్న ఈ సాయుధ పోరాట ప్రభావం ఇతర ప్రాంతాలపై పడి కమ్యూనిస్టులు బలపడుతారనే భయంతో అప్పటి నెహ్రూ ప్రభుత్వం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ తో కుమ్మక్కై, ఆపరేషన్ పోలో అనే సైనిక చర్యతో పటేల్ సైన్యం తెలంగాణ ప్రాంతంపై దండెత్తి ఇక్కడి సాయుధ పోరాటాన్ని అణిచివేసి, కమ్యూనిస్టులతో పాటు అమాయకమైన వేలాది ప్రజలను అక్రమంగా జైలులో బందించారన్నారు. ఆ సైనిక చర్యలో వేలాది అమాయక ప్రజలను కమ్యూనిస్టు అనే నేపంతో కాల్చి చంపి, మహిళలపై హత్యాచారాలు, మానభంగాలు చేసి ప్రజలను హింసించచేవారని వారు మాట్లాడారు. ఆపరేషన్ పోలో సైనిక చర్య తర్వాత సెప్టెంబర్ -17 న అప్పటి భారత ప్రభుత్వంలో తెలంగాణ ప్రాంతాన్ని ప్రజల అభిప్రాయ సేకరణ లేకుండా భారతదేశంలో కలిపారని, ప్రశ్నించిన కమ్యూనిస్టును, ప్రజలను చిత్ర హింసలు పెడుతూ అప్పటి పటేల్ సైన్యం ప్రజల పట్ల కర్కషంగా ప్రవర్తించరాని ఈ ఆపరేషన్ పోలో అనేది ఒక భూటకపు చర్య అని వారు మాట్లాడుతూ ఈ సెప్టెంబర్ -17 ముమ్మాటికీ తెలంగాణ విద్రోహ దీనమే అని వారన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ, శరత్, శివ, నరేందర్, మహేష్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు చరణ్, అశోక్, సుచేందర్, రాక్షత్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

- త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క
- జిల్లా కలెక్టర్ దివాకర్ జిల్లా ఎస్పీ శభరీష్





**ములుగు జిల్లా, నేటిధాత్రి :** ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి ధనసరి అనసూయ సీతక్క విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన మంత్రి పుర ప్రముఖులకు అధికార అనధికారులకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా జిల్లా ప్రగతిని సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు.

ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు విచ్చేసిన జిల్లా ప్రజలకు తెలంగాణ పోరాట యోధులకు ప్రజా ప్రతినిధులకు పుర ప్రముఖులకు వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులకు మీడియా ప్రతినిధులకు విద్యార్థిని విద్యార్థులకు నా హృద యపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను చరిత్రలో 1948వ సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీకి ఒక విశిష్టత ఉంది. 76 సంవత్సరాల క్రితం ఇదే రోజున మన తెలంగాణ భారతదేశంలో అంతర్భాగంగా మారింది రాచరిక పరిపాలన నుండి ప్రజా స్వామ్య దశలోకి పరివర్తన చెందింది మన స్వాతంత్ర సమరయోధులు మేధావుల దూర దృష్టి ప్రభావవంతమైన చర్యల వల్ల భారత దేశం ఒక శక్తి వంతమైన గణతంత్రంగా అవతరించింది. భారతదేశ నిర్మాణంలో తెలంగాణ ప్రజలు భాగం పంచుకుని 76 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటున్నాం తెలంగాణ ప్రజాస్వామిక స్వేచ్ఛ పొందడం కోసం ఆదివాసీ యోధుడు కుమ్రం భీమ్ తన అమరత్వంతో చరిత్రను వెలిగించిన దొడ్డి కొమురయ్యలతో పాటు నాటిపోరాటానికి నాయకత్వం వహించిన మహనీయులు రావి నారాయణ రెడ్డి, స్వామి రామానంద తీర్థ భీంరెడ్డి నర్సింహారెడ్డి వీర వనిత చాకలి ఐలమ్మ, ప్రజా ఉద్యమానికి సేనాధిపతిగా నిలిచిన ఆరుట్ల రామచంద్రారెడ్డి ఆరుట్ల కమలాదేవి బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్ దేవులపల్లి వేంకటేశ్వర్ రావు బద్దం ఎల్లారెడ్డి వంటి ప్రజానేతల త్యాగాలను సగర్వంగా స్మరించుకుందాం తమ అక్షరాలతో ప్రజల్లో ఉత్తేజాన్ని నెలకొల్పిన సురవరం ప్రతాపరెడ్డి, ప్రజాకవి కాళోజి మగ్దూం మొహియుద్దీన్ దాశరథి కృష్ణమాచార్య, సుద్దాల హనుమంతు బండి యాదగిరి షోయబుల్లాఖాన్ వంటి సాహితీమూర్తులకు ఘనమైన నివాళులర్పిద్దాం ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను అలాగే ములుగు జిల్లా సమగ్రాభివృద్ధికి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని మీకు వివరించడానికి సంతోషిస్తున్నాను

### మహాలక్ష్మి పథకం అమలు..

హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే అమలు ప్రారంభించి చరిత్ర సృష్టించింది ఆడబిడ్డలకు తొలి ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర నలుమూలలకు ఎక్కడి నుండి ఎక్కడికైనా అణాపైసా ఖర్చు లేకుండా ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించడానికి అవకాశం కల్పించాం. జిల్లాలో ఇప్పటి వరకు 54 లక్షల 38 మంది మహిళలు ఉచితంగా ప్రయాణించగా, 28 కోట్ల 72 లక్షల 75 వేల పైగా రూపాయలు మహిళలకు ఆదా చేకూర్చడం జరిగింది

### రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు..

రాష్ట్రంలో నిరుపేద సైతం కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లి ఖరీదైన వైద్యాన్ని పొందాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా అందించే వైద్య చికిత్సల పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచింది. కొత్తగా 163 చికిత్సలను ఈ పథకంలో చేర్చింది. మొత్తం 1835 చికిత్సలకు 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందుతోంది జిల్లాలో ఇప్పటి వరకు 3061 మందికి ఈ పథకం ద్వారా వైద్య సేవలు అందించాం. ఇందుకు గాను 6 కోట్ల 31 లక్షల 93 వేల వరకు ఖర్చు చేశాం వర్షా కాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ఇంటింటి జ్వర సర్వే నిర్వహిస్తూ వైద్య సేవలు అందిస్తున్నాం

### 500 కే వంట గ్యాస్ సిలెండర్ పంపిణీ..

ఆడబిడ్డల కన్నీళ్లు తుడవాలన్న లక్ష్యంతో ప్రారంభించిందే మహాలక్ష్మీ పథకంలోని మరో పథకం 500 రూపాయలకే వంట గ్యాస్ ఇవ్వాలన్న ఆలోచన ఈ కార్యక్రమాన్ని ఈ ఏడాది ఫిబ్రవరి 27న ప్రారంభించాం ఈ పథకం ద్వార జిల్లాలో ఇప్పటి వరకు 48 వేల 493 మంది లబ్దిదారులను గుర్తించి 90 వేల 290 సిలెండర్లు సరఫరా చేసి 2 కోట్ల 41 లక్షలు సబ్సిడి చెల్లించాం

### గృహజ్యోతితో పేదల ఇంట వెలుగులు..

అల్పాదాయ వర్గాలవారికి విద్యుత్ బిల్లుల భారం తగ్గించి, వారి గృహాలలో చీకట్లను పారదోలి, విద్యుత్ కాంతులను నింపేందుకు గృహజ్యోతి పథకం అమలు చేస్తున్నాం. 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వాడే ప్రతి ఇంటికి ఉచిత వెలుగులు పంచుతున్నాం. ఈ పథకాన్ని 2024 మార్చిలో ప్రారంభించాం. జిల్లాలో ఇప్పటి వరకు 39 వేల 528 మంది ఈ పథకం ద్వారా లబ్ధిపొందుతున్నారు. దీనికి 7 కోట్ల 3 లక్షల 69 వేల రూపాలను సబ్సిడి చెల్లించాం.

### ఇందిరమ్మ ఇళ్ళు..

పేద బడుగు వర్గాల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్లు పేరుతో నూతన గృహనిర్మాణ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. భద్రాద్రిలో పరమ పవిత్రమైన శ్రీరాముని సన్నిధిలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం ఇందులో భాగంగా మన జిల్లాకు 3790 ఇళ్ళను మంజూరు చేయడం జరిగినది



### రైతన్నలకు రూ. 2 లక్షల వరకూ రుణ మాఫీ..

మా ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు రెండు లక్షల రూపాయల వరకూ రైతుల రుణాలను మాఫీ చేశాం. రుణ మాఫీతో తెలంగాణలో రైతులు రుణ విముక్తులై స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నారు.

రైతును రాజును చేయడం మా సంకల్పం... రైతు బాగుంటే రాష్ట్రం పచ్చగా ఉంటుందని రైతుకు రుణమాఫీ చేయడంతో రైతన్నలు నేడు సంతోషంగా ఉన్నారని చెప్పడానికి సంతోషంగా ఉంది. జిల్లాలో 23 వేల 857 మంది రైతులకు 194 కోట్ల 57 వేల రూపాయలు రుణమాఫీ చేసి రైతన్నలకు అప్పుల భాద నుండి విముక్తి కలిగించాం

### రైతు భరోసా..

అర్హులైన రైతు లందరికీ రైతు భరోసా పథకాన్ని ఎకరానికి 15 వేల రూపాయల చొప్పున అందించాలన్నది మా ప్రభుత్వ సంకల్పం గతంలో అమలు జరిగిన రైతు బంధు పథకం కింద ఎకరాకు సంవత్సరానికి 10 వేల రూపాయలు మాత్రమే చెల్లించారు. మా ప్రభుత్వం విధివిధానాలు రూపొందించి త్వరలో రైతు భరోసా పథకం అమలు చేయబోతుంది.

### సన్న వడ్లకి రూ.500 బోనస్..

మన రాష్ట్రంలో వరి సాగు చాలా విస్తారంగా జరుగుతోంది. కానీ, పండిన పంటకు సరైన గిట్టుబాటు ధర రాక రైతన్నలు తీవ్రంగా నష్టపోతున్నారు. రాష్ట్రంలో సన్నరకం వరి ధాన్యం సాగును ప్రోత్సహించేందుకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది

### పంటల బీమా పథకం..

రైతులకు పంటలబీమా పథకం వర్తింపచేయడానికి ఈ సంవత్సరం నుంచి ఫసల్ బీమా యోజన పథకంలో చేరాలని ప్రభుత్వం నిర్ణయించింది ఈ పథకం కింద రైతుల తరపున బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుంది. అంతే కాకుండా వ్యవసాయ మరియు రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం "తెలంగాణ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ ను ఏర్పాటు చేసింది.

### విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు..

తెలంగాణలో విద్యా వ్యవస్థను మెరుగు పరచడానికి "తెలంగాణ విద్యా కమిషన్" ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అంగన్వాడిలను ప్రీ ప్రైమరీ స్కూళ్లుగా మార్చబోతున్నాం ప్రాథమిక పాఠశాలలు మొదలు విశ్వవిద్యాలయాల వరకూ నాణ్యమైన విద్యాబోధన, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనకు ఒక మిషన్ మోడ్ లో చేయాలని ప్రభుత్వం సంకల్పించింది పాఠశాలలు తెరిచిన రోజునే పిల్లలందరికీ యూనిఫారాలు పాఠ్యపుస్తకాలు అందజేశాం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌలిక వసతులు కల్పిస్తున్నాం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థుల కోసం ప్రతి నియోజకవర్గంలో ఒకే ఆవరణలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లను నిర్మించబోతున్నాం మహిళలను వ్యాపార పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకానికి శ్రీకారం చుట్టింది శ్రీనిధి ఏర్పాటు బ్యాంకులతో అనుసంధానం ద్వారా మహిళలకు లక్ష కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మహిళలకు ఆసక్తి ఉన్న రంగాలలో వృత్తి నైపుణ్య శిక్షణ ఇప్పించి బ్రాండింగ్ మార్కెటింగ్ లో మెలకువలు పెంపొందించే సౌకర్యాలు కల్పిస్తున్నాం. జిల్లాలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ పౌల్ట్రీ డైరీ మీసేవ తదితర వ్యాపారాల ఏర్పాటుకు మహిళలను ప్రోత్సహించడంతోపాటు కొన్ని వ్యాపారాలను గ్రౌండింగ్ చేయడం జరిగింది వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యం. పరిసరాలు పరిశుభ్రతతోనే వ్యాధులు దరిచేరని ఆరోగ్య సమాజం రూపుదిద్దుకుంటుంది. ప్రజలు ఆరోగ్య జీవితాన్ని గడిపేందుకు ప్రతి ఇల్లు పరిశుభ్రతతో, మొక్కలతో నందనవనం కావాలి. ప్రతి కుటుంబం తు.చ. తప్పక ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలని కోరుతున్నాను ఆగష్టు సెప్టెం బర్ మాసాల్లో వచ్చిన భారీ వర్షాలకు చెరువులు పూర్తిస్థా యిలో నిండుకుని మత్తడి పోసాయి, జిల్లా యంత్రాంగం చేపట్టిన ముందస్తు చర్యలతో వరద గండం నుండి బయ ట పడడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం సేవలను అభినందిస్తున్నాను. జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సమర్ధవంతంగా అమ లు చేసేందుకు తమ పూర్తి సహకారం అందిస్తున్న పార్లమెంట్ సభ్యులు శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు వివిధ సంస్థల చైర్మన్ లు డైరెక్టర్లు సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఉద్యోగులు స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులకు ఈ సందర్భంగా శుభాభినందనలు తెలుపు చున్నాను జిల్లా అభివృద్ధికి సహకారం అందిస్తున్న గౌరవ న్యాయ మూర్తులకు వారి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియ జేస్తు న్నాను వేడుకలకు విచ్చేసిన తెలంగాణ పోరాట యోధు లకు ప్రత్యేక ప్రణామాలు శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం నిమగ్నమవుతున్న జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గారికి, సిబ్బందికి అభినందనలు నిరంతరం ప్రజల్లో అవగాహన పెంపొదిస్తూ ప్రజలను చైతన్య పరచడంలో ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు వివరించి ప్రభుత్వ పథకాల ఫలాలు చివరి గడపకు చేరేలా తమవంతు సహకారం అందిస్తున్న ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు నా ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాల బాలికలకు నా ఆశీస్సులు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా ఓ అందరికి మరో సారి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను జై హింద్. ఈ వేడుకల్లో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీ ణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖా మాత్యులు ధనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఎస్పి షభరిష్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్ మహేందర్ జి అదన పు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు ఆర్డీఓ సత్యాపాల్ రెడ్డి, పుర ప్రముఖులు అన్ని శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది ప్రజలు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



**చెన్నూరు, (మంచిర్యాల), నేటిధాత్రి:** సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని చెన్నూర్ పట్టణ బీజేపీ కార్యాలయం (15వ వార్డు) వద్ద పట్టణ బీజేపీ అధ్యక్షుడు జాడి తిరుపతి అధ్యక్షతన జాతీయ జెండ ఎగరవేయడం జరిగినది. అదే విధంగా ఈ రోజు మన దేశ ప్రధాని అయిన శ్రీ నరేంద్ర మోడీ పుట్టిన రోజు సందర్భంగా చెన్నూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు చెన్నూర్ పట్టణ బీజేపీ నాయకులు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ఎందరో తెలంగాణ బిడ్డలు ఆత్మ బలిదానం వల్ల ఈ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం అని చెప్పడం జరిగింది. ఇటువంటి రోజును భారత ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవంగా జరుపుకోవాలని అదేశించగా ఈ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తప్పు పట్టించే విధంగా ఈ రోజును తెలంగాణ విమోచన దినోత్సవం బదులుగా ప్రజాపాలన దినోత్సవంగా పేరు మార్చి వేడుకలు నిర్వహించడం సరికాదు అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు రాపర్తి వెంకన్న,జిల్లా చేరికల కమిటీ సభ్యులు చెన్నూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తుల సమ్మయ్య, చెన్నూర్ పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శులు గర్రెపల్లి వెంకట నర్సయ్య,తుమ్మ శ్రీపాల్, రెండవ వార్డు కౌన్సిలర్ కమ్మల శ్రీనివాస్, కో ఆప్షన్ మెంబర్ కె వి ఎం శ్రీనివాస్,పట్టణ ఇన్చార్జి రత్న లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఓబీసీ మోర్చ కార్యవర్గ సభ్యులు కొండపాక చారి,జిల్లా ఎస్సీ మోర్చ ఉపాధ్యక్షులు తలారి రాజులు,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివ క్రిష్ణ, పట్టణ బీజేపీ నాయకులు కాయిత రాజేష్, వంశి, మద్ద మధు,అడప శ్రీనివాస్,జనార్ధన్, రాజబాపు,గణేష్ సింగ్, ,కాయిత్ వెంకటేష్,సుంకరి శ్రావణ్, శ్రీకాంత్ ,సాయి తదితర బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐడిఓసి కార్యాలయంలో ఘనంగా ప్రజా పాలన వేడుకలు




**వనపర్తి నేటిధాత్రి :** ప్రజా పాలన వేడుకల సందర్భంగా వనపర్తిలో తివర్ణ పతకాన్ని రాష్ట్ర షెడ్యూల్ కులాల కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం ఆవిష్కరించారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి వనపర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే తుడి మేగా రెడ్డి ప్రజా పాలన దినోత్సవ వేడుకలు జిల్లా కేంద్రంలో ఐ డి ఓ సి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం ముఖ్య అతిథులుగా హాజరై తివర్ణ పతకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ప్రీతం మాట్లాడుతూ ఆనాటి నిజం పాల నుండి జవహర్ లాల్ నెహ్రూ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం విముక్తి కల్పిస్తే గత ప్రభుత్వ నిజాం పాలన నుండి రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్పించారాని అన్నారు..తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేకత ఉందని,ఎంతోమంది పోరాటాలు,త్యాగాల ఫలితంగా నిజం నియంతృత్వ పాలన నుండి విముక్తి లభించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రామదాస్ తేజావత్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ కొంకి వెంకటేష్,ఉమ్మడి గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సత్య శీల రెడ్డి, రేవెల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగశేషు,గోపాల్ పేట్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్,మెడికల్ రాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లికి పాలాభిషేకం

## నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి



**ములుగు జిల్లా, నేటిధాత్రి :** తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి ఆదేశాల మేరకు మంగళవారం ఏటూరు నాగారం పట్టణంలోని తెలంగాణ తల్లికి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు నియోజకవర్గ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి బడే నాగజ్యోతి పాల్గొన్నారు ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ తెలంగాణ తల్లిని అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్ తో పాటు తెలంగాణ వాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారనీ పేర్కొన్నారు తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ గారి విగ్రహంతో పాటు తెలంగాణలో ఎంతోమంది మేధావుల విగ్రహాలు పెట్టకుండా తెలంగాణకు ఏమి సంబంధం లేనటువంటి వ్యక్తి రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ తల్లిని అవమానిస్తే తెలంగాణ ఆత్మ గౌరవాన్ని అవమానించినట్టేనని మేము కచ్చితంగా అధికారంలోకి వస్తాం వచ్చిన వెంటనే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తీసివేసి గాంధీభవన్ కు చుట్టి పంపిస్తాం అన్నారు.

# పటేల్ కృషితోనే తెలంగాణకు విమోచనం




**హైదరాబాద్,నేటిధాత్రి:**
నియంతృత్వ నిజాం నుంచి ప్రజలకు విమోచన లభించిన రోజు ఇది అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. పరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పరేడ్ మైదానంలో జాతీయ జెండాను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆవిష్కరించారు. అమరజవాన్ల స్తూపం, సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. నిజాంపై వేల మంది ప్రజలు వీరోచితంగా పోరాటం చేశారని కొనియాడారు. ప్రజల బలిదానాలు, త్యాగాల తరువాత తెలంగాణకు స్వాతంత్య్రం వచ్చిందన్నారు. రజకార్ల మెడలు వంచడంలో దివంగత మాజీ ఉప ప్రధాని వల్లభాయ్ పటేల్‌ది సాహసోపేత పాత్ర అని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. రజాకార్ల వారసత్వ పార్టీకి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కొమ్ముకాస్తున్నాయని దుయ్యబట్టారు. భర్కత్ పురలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. హైదరాబాద్ విమోచనానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ విశేష కృషి చేశారని కేంద్రహోంమంత్రి అన్నారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చినా హైదరాబాద్‌కు మాత్రం వెంటనే రాలేదన్నారు. నిజాం, రజాకార్ల ఆగడాలకు.. ఆపరేషన్ పోలో ద్వారా పటేల్ ముగింపు పలికారనికొనియాడారు. పటేల్ పోలీస్ యాక్షన్‌తో నిజాం సైన్యం తలవంచిందన్నారు. పటేల్ చేపట్టిన ఆపరేషన్ పోలోతో నిజాం తలవంచారని..13 నెలల తర్వాత తెలంగాణకు స్వాతంత్య్రం సిద్ధించిందన్నారు. పటేల్ లేకపోతే హైదరాబాద్ విమోచనానికి మరింత సమయం పట్టేదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నిజాం పాలన నుంచి విముక్తి లభించి 75 ఏళ్లు గడిచినా
ఎవరూ విమోచన దినోత్సవ వేడుకలు జరపడానికి ముందుకు రాలేదని కేంద్రమంత్రి అన్నారు. ఇన్నాళ్లూ ఈ వేడుకలు నిర్వహించడానికి ఏ ప్రభుత్వమూ సాహసించలేదని పేర్కొన్నారు. విమోచన దినోత్సవం నిర్వహించేందుకు అన్ని పార్టీలు భయపడ్డాయని తెలిపారు.



ఈ వేడుకలను వైభవంగా నిర్వహించాలని ప్రధాన మంత్రి మోదీ ప్రకటన చేసిన తర్వాతే మిగతా పార్టీలు నిద్రలో నుంచి మేల్కొన్నాయని వ్యాఖ్యానించారు. నిజాం, రజాకార్ల ఆగడాలకు ఆపరేషన్ పోలో ద్వారా సర్దార్ పటేల్ ముగింపు పలికారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేక పోరాటంలో ఎందరో ప్రాణాలు అర్పించారు. హైదరాబాద్ స్వాతంత్య్రం కోసం ఎందరో సైనికులు ప్రాణాలు అర్పించారని తెలిపారు. రజాకార్లు గ్రామాల్లో హత్యలు, మహిళలపై అత్యాచారాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నిజాం పాలనలో మహిళలపై లెక్కలేనన్ని ఆగడాలు జరిగాయన్నారు. జలియన్‌వాలాబాగ్ తరహా ఘటన గుండ్రాంపల్లిలో జరిగిందని.. ఆ ఘటనలో ఎంతో మంది నేలకొరిగారని పేర్కొన్నారు. తెలంగాణను పాలించిన పార్టీలన్నీ ఓటు బ్యాంకు కోసమే పనిచేశాయన్నారు. విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించలేదన్నారు. విమోచనోత్సవాలతో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ పరిసరాలు శోభాయ మానంగా మారాయి. పోలీసుల కవాతులు, వీవీఐపీల రాక, కళాకారుల నృత్యాలతో విమోచన వేడుకలు నభూతో నభవిష్యత్ అన్నట్లుగా సాగాయి. వేడుకల్లో కళాకారులు నృత్యాలతో అలరించారు. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా సంప్రదాయ వస్త్రాలంకరణలో ప్రదర్శనలు ఇచ్చారు. మూడు రాష్ట్రాల కళారూపకాల ప్రదర్శనతో పరేడ్ గ్రౌండ్స్ పరిసరాలు మార్మోగాయి. డప్పుదరువులు, ఒగ్గు కథలతో కళాకారులు హోరెత్తించారు.

# కన్నుల పండుగగా గణేష్ నిమజ్జనం

- గంగమ్మ ఒడిలో సేదతీరిన మహాగణపతి
- భక్తుల కోలాహలంతో సందడిగా సాగరతీరం
- భారీగా తరలివచ్చి నిమజ్జనాన్ని వీక్షించిన జనం
- పోలీసుల ప్రత్యేక చర్యలతో సమయానికే నిమజ్జనోత్సవం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
కోలాటాలు..భజనలు..తీన్మార్ స్టెప్పులు.. భాజాభజంత్రీలు...గణపతి బొప్పా మోరియా అంటూ భక్తుల నినాదాల మధ్యగణేశ్ నిమజ్జనం సందడిగా సాగింది. హుస్సేన్ సాగర్ పరిసరాలు పులకించాయి. ప్రజలు తండోపతండాలుగా తరలి వచ్చి వేడుకలను ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ క్రమంలో అనుకున్న సమయానికే ఖైరతాబాద్ మహా గణేశుడి విగ్రహ నిమజ్జనం అంగరంగా వైభవంగా జరిగింది. జయజయధ్వానాల మధ్య అంతిమ పూజలు అందుకున్న ఖైరతాబాద్ మహా గణనాథుడు గంగమ్మ ఒడికి చేరాడు. ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం మంగళవారం ఒంటిగంటన్నరకు పూర్తయ్యింది. ట్యాంకుబండ్‌పై నాలుగో నెంబర్ క్రేన్ ద్వారా బడా గణపతిని హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేశారు. ఖైరతాబాద్ మహా గణపతి కోసం హైదరాబాద్ నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. హుస్సేన్ సాగర్ పరిసర ప్రాంతాలు గణపతి బప్పా మోరియా నినాదాలతో హోరెత్తాయి. మహాగణపతి నిమజ్జనాన్ని చూసి భక్తులు పులకించిపోయారు. ఖైరతాబాద్ గణపతి నిమజ్జనం వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొన్నారు. బడా గణపతికి భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిమజ్జనం పూర్తి చేశారు. మంగళవారం ఉదయం నుంచి ఖైరతాబాద్ గణేశుడి శోభాయాత్ర అట్టహాసంగా, కన్నుల పండుగలా జరిగింది. గత సంవత్సరం నుంచి ఖైరతాబాద్ నిమజ్జన కార్యక్రమం ముందుగానే జరుపుతున్నారు. ఖైరతాబాద్ బాద్ నుంచి ఉదయం 7 గంటలకు ప్రారంభమైన సప్తముఖ మహాగణపతి శోభాయాత్ర ప్రారంభమైంది. టెలిఫోన్ భవన్, సెక్రటేరియట్, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా ట్యాంక్‌బండ్ చేరుకున్నాడు. అనంతరం వెల్డింగ్ పనులు పూర్తయిన తర్వాత.. మహాగణపతికి నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు. నాలుగో నంబర్ క్రేన్ వద్ద లంబోధరుడిని నిమజ్జనం చేశారు. మహాగణపతి నిమజ్జనాన్ని తిలకించేందుకు భారీగా భక్తులు తరలివచ్చారు. దీంతో ట్యాంక్‌బండ్ జనసంద్రంగా మారిపోయింది. భాగ్యనగరమే కాదు దేశవ్యాప్తంగా ఖైరతాబాద్ గణేశుడికి ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నది. ఉత్సవాలను ప్రారంభించి 70 ఏండ్లు పూర్తయిన సందర్భంగా ఈసారి రికార్డు స్థాయిలో 70 అడుగుల ఎత్తయిన విగ్రహాన్ని ప్రతిష్టించారు. శిల్పి చిన్నస్వామి రాజేందర్ ఆధ్వర్యంలో లంబోధరుడుని రూపొందించారు. 200 మంది కార్మికులు ఒకటిన్నర రోజులు శ్రమించి గణేశుడిని అలంకరించారు. 11రోజులపాటు మహాగణపతిని లక్షలాది మంది భక్తులు, సందర్శకులు దర్శించుకున్నారు. ఈసారి రూ.కోటి 10 లక్షల ఆదాయం సమకూరిందని నిర్వాహకులు వెల్లడించారు. హుండీ ద్వారా రూ.70 లక్షలు రాగా, ప్రకటనలు, హోర్డింగుల ద్వారా మరో రూ.40 లక్షలు సమకూరాయి. గణేష్ నిమజ్జనంలో పాల్గొన్న తొలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి నిలిచారు. పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగిన ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రేవంత్ రెడ్డి.. అటు నుంచి నేరుగా ట్యాంక్‌బండ్ ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకున్నారు. మహాగణపతి నిమజ్జనం జరిగే క్రేన్ నంబర్ 4 వద్ద పరిశీలన జరిపారు. అక్కడి నుంచే హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జన కార్యక్రమాలను వీక్షించారు. ఇక ఉదయం నుంచే పలు ప్రాంతాల నుండి గణేశ్ విగ్రహాలు ట్యాంక్‌బండ్‌కు చేరుకున్నాయి. భక్తుల జయ జయ ధ్వానాల మధ్య గౌరీపుత్రుని తనయుడు గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. సూపర్ క్రేన్ ద్వారా 70 అడుగుల మహాశక్తి గణపతిని నిమజ్జనం చేశారు. అంతకుముందు ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా భాగ్యనగరం సందడిగా మారింది. ట్యాంక్ బండ్ పరిసరాలు జనసంద్రంగా మారాయి. ఇసుకేస్తే రాలనంతగా భక్తులు తరలి రావడంతో ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ మార్గ్, తెలుగుతల్లి ఫ్లై ఓవర్, సచివాలయం,



ఐమాక్స్ మార్గాలు కిక్కిరిసిపోయాయి. వేలాది విగ్రహాలు గంగమ్మ ఒడికి చేరుతున్నాయి. బుధవారం సాయంత్రానికి అన్ని విగ్రహాల నిమజ్జనం పూర్తవుతుందని అధికారులు భావిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా దాదాపు 25 వేల మంది పోలీసులు బందోబస్తు విధుల్లో నిమగ్నమయ్యారు. సీసీ కెమెరాలతో నిఘా తీవ్రం చేశారు. ఆకతాయిల చర్యలు అరికట్టేలా షీ టీమ్స్ బృందాలు సైతం రంగంలోకి దిగాయి. గణేష్ నిమజ్జనం సందర్భంగా మంగళ, బుధవారాల్లో నగరంలో పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు అమలు అవుతున్నాయి. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లోని పలు ప్రాంతాల నుంచి పెద్దఎత్తున గణేష్ విగ్రహాలు హుస్సేన్ సాగర్ వైపు రానుండడంతో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నామని సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. మరోవైపు, గణేష్ నిమజ్జనం ఉత్సవాల సందర్భంగా అర్ధరాత్రి వరకూ ఎంఎంటీఎస్ రైళ్ల అదనపు సర్వీసులను ద.మ రైల్వే నడపనుండగా.. ఆర్టీసీ సైతం ప్రత్యేక బస్సులు నడపనుంది. అర్ధరాత్రి 2 గంటల వరకూ మెట్రో సర్వీసులు నడుస్తాయని అధికారులు వెల్లడించారు.

# చరిత్ర సృష్టించిన సీఎం రేవంత్



**హైదరాబాద్,నేటిధాత్రి:**
వినాయక నిమజ్జనోత్సవంలో పాల్గొన్న తొలి సిఎంగా సిఎం రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించారు. పబ్లిక్ గార్డెన్స్‌లో జెండా ఆవిష్కరణ అనంతరం నేరుగా ఆయన నెక్లెస్ రోడ్డుకు చేరారు. ట్యాంక్ బండ్ పై నిమజ్జనం క్రేన్స్ వద్ద పరిస్థితులను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. జీహెచ్ఎంసీ కార్మికురాలిని పలకరించి సమస్యలు తెలుసుకున్నారు. క్రేన్ డ్రైవర్స్, ఇతర సిబ్బంది అప్పుడప్పుడు విశ్రాంతి తీసుకునేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. మూడు షిఫ్టుల్లో డ్రైవర్స్ ,ఇతర సిబ్బందికి విధులు కేటాయించేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారుకు సూచించారు. నిమజ్జనం పక్రియ ముగిసే వరకు అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఎప్పటికపుడు పరిస్థితులను అంచనా వేస్తూ అలెర్ట్ గా ఉండాలని పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసారు. ఈ సందర్భంగా కైరతాబాద్ గణేశ్ నిమజ్జనాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. సిఎం వెంట మేయర్ విజయలక్ష్మి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ , ఎమ్మెల్యే దానం నాగేందర్ డిజిపి , కమిషనర్, జిహెచ్ఎంసి కమిషన్ ఆమ్రపాలి తదితరులు ఉన్నారు. మరోవైపు భాగ్యనగరంలో గణేష్ నిమజ్జనం అశేష భక్తజనం మధ్య కోలాహలంగా సాగింది. మంగళవారం మధ్యాహ్నం ఖైరతాబాద్ మహాగణపతి వేలాది మంది భక్తుల జయ జయ ధ్వానాల మధ్య గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. వేలాది విగ్రహాలు నిమజ్జనానికి తరలివచ్చాయి. ఈ క్రమంలో హుస్సేన్ సాగర్ పరిసరాలు భక్తజన సంద్రంగా మారాయి. విపరీతమైన రద్దీతో ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ గేట్లను సిబ్బంది మూసేశారు. పది నిమిషాలకోసారి గేట్లు తెరిచి ప్రయాణికులను లోపలికి అనుమతించేలా చర్యలు చేపట్టారు. దీనిపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అటు, ఖైరతాబాద్ మెట్రో స్టేషన్‌తో పాటు బస్టాప్స్ సైతం కిక్కిరిసిపోయాయి. 70 అడుగుల ఖైరతాబాద్ గణేశుని భారీ విగ్రహ నిమజ్జనాన్ని కనులారా వీక్షించేందుకు వేలాదిగా భక్తులు తరలిరావడంతో ఈ పరిస్థితి నెలకొంది. ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ మార్గ్, తెలుగు తల్లి ఫ్లైవర్, సచివాలయం, ఐమాక్స్ మార్గాలు జనసంద్రంగా మారాయి. ఈ క్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు. దాదాపు 25 వేల మంది పోలీస్ సిబ్బంది బందోబస్తు విధుల్లో నిమగ్నమయ్యారు.

# వినాయక నిమజ్జనంలో సీఎం మనవడి సందడి



**హైదరాబాద్,నేటిధాత్రి:**
నగరంలో గణేష్ నిమజ్జనం కోలాహలంగా సాగుతోంది. భక్తుల కోలాటాలు, భజనలు, బ్యాండ్ మేళాలతో అంగరంగ వైభవంగా నిమజ్జనాలు జరుగుతున్నాయి. దీనికి జీహెచ్ఎంసీ భారీ ఏర్పాట్లు చేసింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మనవడు చిందులు వేస్తున్న వీడియో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మనవడి డ్యాన్సుకు సీఎం ఫిదా అయ్యారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఏడాది రెండు అడుగుల నుంచి దాదాపు 70 అడుగుల వరకు విశేషంగా వివిధ మండపాల్లో గణనాథుడు భక్తులకు దర్శనమిచ్చాడు. ఇటు ఖైరతాబాద్ గణేష్ నిమజ్జనానికి కూడా ఏర్పాట్లు భారీగా చేశారు. శోభా యాత్ర నిర్విఘ్నంగా కొనసాగుతోంది. గ్రేటర్‌లో ఈ ఏడాది లక్షా 40 వేల గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే 40 వేల వినాయక విగ్రహాలు నిమజ్జనం అయ్యాయి. ఇవాళ లక్ష గణేష్ విగ్రహాల నిమజ్జనం కానున్నాయి. హుస్సేన్‌సాగర్‌లోనే ఈరోజు 30 వేల గణేష్ విగ్రహాలు నిమజ్జనమవుతాయి. వడివడిగా హుస్సేన్‌సాగర్ వైపు ఖైరతాబాద్ గణేషుడు తరలుతున్నాడు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

# తెలంగాణ విమోచనమే .. విలీనం కానేకాదు!

**హైదరాబాద్,నేటిధాత్రి:**
పరేడ్ గ్రేండ్స్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ విమోచన దినోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించామని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. బీజేపీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల సందర్భంగా మాట్లాడిన ఆయన.. ఈ రోజు విమోచన దినోత్సవమే పునరుద్ఘాటించారు. విమోచన దినోత్సవం జరపక పోవడం తెలంగాణ ప్రజలను అవమాన పరచడమేనని అన్నారు. చరిత్రను తెరమరుగు చేసే ప్రసక్తే లేదన్నారు. మజ్లిస్ నేతలకు భయపడి తెలంగాణ ప్రభుత్వం ప్రజాపరిపాలన దినోత్సవం జరుపుతోందని బండి సంజయ్ ఆరోపించారు. తెలంగాణ స్వాతంత్య్ర దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అభాసుపాలు చేస్తుందన్నారు. ఒవైసీ కుటుంబానికి రేవంత్ కూడా దాసోహం అయ్యారని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించిన తర్వాతనే కదలిక వచ్చిందని అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవంలో భాగంగా.. భాజపా రాష్ట్ర కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పార్టీ నేతలు నివాళులు అర్పించారు.

అనంతరం దేశానికి స్వాతంత్య్రం వచ్చిన ఏడాది తర్వాత తెలంగాణకు నిజాం పాలన నుంచి విముక్తి లభించిందని బండి సంజయ్ పేర్కొన్నారు. ఈ ఏడాదిపాటు ప్రజలు ఎంతో నరకయాతన అనుభవించి, భరించారని తెలిపారు. ఆనాడు తెలంగాణ మహిళలపై నిజాం సంస్థానం చేసిన అకృత్యాలు అత్యంత ఘోరమైనవని ఆయన వాపోయారు. తరవాత నాటి భారతదేశ హోంమంత్రి పటేల్ సెప్టెంబర్ 13న ఆపరేషన్ పోలోను ప్రారంభిస్తే, 17వ తేదీన ప్రజలకు విముక్తి లభించిందని, దీన్నే తెలంగాణ విమోచన దినోత్సవంగా నేడు జరుపుకుంటున్నామన్నారు. ఈ పోరాటంలో చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య లాంటి ఎందరో మహానుభావులు నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. వీరి అందరి త్యాగాల ఫలితమే నేడు ఈ తెలంగాణ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని భాజపా ఎన్నో ఏళ్లుగా పోరాటం చేసిందని బండి సంజయ్ అన్నారు. ఎందరో త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణలో ఇంత ఘోరమైన పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు.

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్, ఎమ్మెల్యే రఘునందన్‌రావు సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు నివాళులర్పించారు. హైదరాబాద్‌ను పాకిస్థాన్‌లో కలపాలని నిజాం చూశారు. దేశ సమైక్యతకు సర్దార్ బలమైన నిర్ణయాలు తీసుకొన్నారు. విలీనం విషయంలో వివాదాలు అవసరం లేదు. దేశ సమైక్యత కోసం అందరూ ముందుకు కదలాలని అన్నారు.

# బాలాపూర్ లడ్డూ మరో రికార్డు

- అత్యధికంగా 30లక్షల ఒకవేయికి వేలం
- పోటీపడి దక్కించుకున్న బీజేపీ నేత కొలను శంకర్ రెడ్డి
- లడ్డూను ప్రధాని మోడీకి అంకితమిస్తున్నట్లు ప్రకటన

**హైదరాబాద్,నేటిధాత్రి:**
బాలాపూర్ గణపతి లడ్డూ మరోసారి రికార్డు ధర పలికింది. ప్రతి సంవత్సరం కొత్త రికార్డులు సృష్టించుకొని బాలాపూర్ గణేష్ లడ్డూ పైపైకి వెళ్తోంది. ఈసారి కూడా అందరి అంచనాలకు తగ్గట్టుగానే పోటాపోటీగా వేలం సాగింది. కొత్తగా తీసుకొచ్చిన రూల్ ప్రకారం ముందుగా గతేడాది లడ్డూ అమ్ముడుపోయిన ధర డబ్బులు డిపాజిట్ చేస్తేనే ఈసారి వేలంలో పాల్గొనే అవకాశం ఇచ్చారు. అందుకే చాలా తక్కువ మంది ఈ డబ్బులు డిపాజిట్ చేసి వేలంలో పాల్గొన్నారు. గతేడాది 27 లక్షలకు లడ్డూ వేలంలో అమ్ముడుపోయింది. దీంతో ఆ 27 లక్షలు డిపాజిట్ చేసిన కొద్ది మంది మాత్రమే ఈ వేలంలో పాల్గొన్నారు. గతేడాది ఆక్షన్‌లో పాల్గొన్న దయానందరెడ్డి కూడా ఈసారి 27 లక్షలు చెల్లించి వేలంలో పాల్గొన్నారు. పోటీలో ఉన్నది తక్కువ మంది అయినప్పటికీ పోటీ మాత్రం ఏమాత్రం తగ్గలేదు. పోటీలో ఉన్న కొద్దిమంది లడ్డూ కోసం హోరాహోరీగా తలపడ్డారు. చివరకు 30 లక్షల ఒక వెయ్యి రూపాయలకు కొలను శంకర్‌రెడ్డి లడ్డూను సొంతం చేసుకున్నారు. గతేడాది ఈ లడ్డూను 27 లక్షల రూపాయలకు ఈయన దక్కించుకున్నారు. ఇసారి కూడా 27 లక్షలు డిపాజిట్ చేసి వేలంలో పోటీ పడి మరీ భారీ ధర చెల్లించి లడ్డూను ఇంటికి తీసుకెళ్లారు. గతేడాది లడ్డూ దక్కించుకున్న తర్వాత బాగా కలిసి వచ్చిందని అందుకే ఈసారి పోటీ పడి మరీ సొంత చేసుకున్నట్టు చెప్పుకొచ్చారు. బాలాపూర్ గణేశ్ లడ్డూ వేలంపాటలో ఈసారి రికార్డు స్థాయి ధర పలికింది. 30లక్షల 1000 రూపాయలకు కొలను శంకర్‌రెడ్డి దక్కించుకున్నారు. గత ఏడాది లడ్డూ రూ.27 లక్షలు పలికింది. స్థానికేతరుడైన దాసరి దయానంద్‌రెడ్డి లడ్డూను దక్కించుకున్నారు. వేలంపాట అనంతరం ఉదయం 11 గంటలకు బాలాపూర్ గణేశుడి శోభాయాత్ర ప్రారంభం అయ్యింది. లడ్డూను దక్కించుకున్న అనంతరం కొలను శంకర్‌రెడ్డి మాట్లాడారు. బాలాపూర్ లడ్డూ మా కుటుంబానికి దక్కడం ఇది తొమ్మిదో సారి. ఈ లడ్డూను ప్రధాని మోదీకి అంకితం చేస్తున్నానని పేర్కొన్నారు. 1994 నుంచి బాలాపూర్‌లో లడ్డూ వేలం పాట కొనసాగుతోంది. మొదట రూ.450తో ప్రారంభం కాగా.. 2016లో రూ.14.65 లక్షలు, 2017లో రూ.15.60లక్షలు, 2018లో రూ.16.60 లక్షలు, 2019లో 17.60 లక్షలు, 2021లో రూ.18.90 లక్షలు, 2022లో రూ.24.60 లక్షలు పలికింది. 2020లో కరోనా కారణంగా వేలం పాట రద్దు చేశారు. బాలాపూర్ ముఖ్య కూడలిలోని బొడ్రాయి వద్ద వేలం పాట నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

# ఢిల్లీ తదుపరి సీఎంగా అతిశి

- ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన ఆప్
- దిల్లీ రాజకీయాల్లో పరిచయం అక్కర్లేని పేరు
- ఆప్ నావను ఎన్నికల్లో ఒడ్డెకకించే బాధ్యత ఆమెదే
- ఆప్‌లో తారాజువ్వలా దూసుకొచ్చిన యువ కెరటం
- ఉన్నత విద్యావంతురాలిగా సమర్థత కలిగిన నేత అతిశి




**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ఆతిశీ మార్లీనా సింగ్.. పేరు దిల్లీ రాజకీయాల్లో పెద్దగా పరిచయం అక్కర్లేదు. కేజ్రీవాల్ తర్వాత పార్టీలోని ఉద్దండులను పక్కనపెట్టి మరీ ముఖ్యమంత్రి పీఠాన్ని కట్టబెట్టింది. ఇక అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆమె దిల్లీ ప్రభుత్వాన్ని నడపనున్నారు. తన వాగ్ధాటితో ప్రతిపక్షాలను ముప్పుతిప్పలు పెట్టడంలో ఆమె దిట్ట. ఉన్నత విద్యావంతురాలు కావడంతో దిల్లీ ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలనే మార్చేసిన ఘనత ఆమెది. మద్యం కుంభకోణంతో దుమ్ముకొట్టుకుపోయిన ఆప్ ప్రతిష్ఠను నిలబెట్టే బాధ్యతను ఇప్పుడు పార్టీ అగ్రనాయకత్వం ఆమె భుజస్కంధాలపై పెట్టింది. కేజ్రీవాల్ బెయిల్‌పై బయటకు వచ్చిన వెంటనే తాను రాజీనామా చేయనున్నట్లు ప్రకటించడం రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. దీంతో ఆతిశీ, గోపాల్ రాయ్, కైలాశ్ గెహ్లోత్, సౌరభ్ భరద్వాజ్, సునీతా కేజ్రీవాల్ వంటి వారి పేర్లు తెరపైకి వచ్చాయి. మనీశ్ సిసోదియాపై కేసులు ఉండటంతో ఆయన ఊసే లేదు. దిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు అత్యంత సన్నిహితుల్లో ఆతిశీ మినహా అందరూ మద్యం కేసులో జైలుకు వెళ్లారు. మార్చి 21న ఆయన కూడా అరెస్టు కావడంతో ఆప్ పగ్గాలు చేపట్టడానికి ద్వితీయశ్రేణి నాయకత్వం కరవైంది. నాడు ఆతిశీ పేరు తెరపైకి వచ్చినా.. కేజ్రీవాల్ జైలు నుంచే ప్రభుత్వాన్ని నడపాలని నిర్ణయించుకొన్నారు. ఆ సమయంలో ఆతిశీ అన్నీ తానై సౌరభ్ భరద్వాజ్‌తో కలిసి పార్టీని ముందుకు నడిపారు. ఓవైపు లోక్‌సభ ఎన్నికలు ముంచుకొస్తుండటంతో నాడు మీడియాలో పార్టీపై ప్రతిపక్షాల దాడులను సమర్థంగా ఎదుర్కొన్నారు. హరియాణా నుంచి దిల్లీకి రోజుకు 100 మిలియన్ గ్యాలెన్ల నీటిని విడుదల చేయడం లేదంటూ ఏకంగా జూన్‌లో నిరాహార దీక్ష చేపట్టారు. ఆ సమయంలో ఆమె ఆరోగ్యం క్షీణించడంతో ఆస్పత్రి పాలయ్యారు. దిల్లీ మంత్రులైన మనీశ్ సిసోదియా, సత్యేంద్ర జైన్ అరెస్టై జైలుకు వెళ్లడంతో వారి పోర్టుఫోలియోల్లో చాలా వాటి భారం ఆతిశీపైనే పడింది. ఆమె 14 శాఖలను చూస్తున్నారు. వీటిల్లో ఎడ్యుకేషన్, ÷నాన్స్, ప్రణాళికా విభాగం, పీడబ్ల్యూడీ, జల, విద్యుత్తు, ప్రజాసంబంధాలు వంటి శాఖలు ఆమె వద్దే ఉన్నాయి. 2015-18 వరకు నాటి విద్యాశాఖ మంత్రి మనీశ్ సిసోదియాకు సలహాదారు హోదాలో విద్యాశాఖను చూడటం ఆతిశీకి కలిసి వచ్చింది. అప్పట్లో విద్యావ్యవస్థలో ప్రవేశపెట్టిన హ్యాపీనెస్ కరికులం, ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ కరికులం అందరి దృష్టినీ ఆకర్షించింది. విద్యార్థుల భావోద్వేగాలపై దృష్టిపెట్టడం, వారిలో పలురకాల స్కిల్స్‌ను పెంపొందించడంపైనా దృష్టిపెట్టారు. ఆ తర్వాత ఆమె విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆమె చేపట్టిన విద్యా సంస్కరణలను పార్టీ తరచూ ఎన్నికల ప్రధాన అజెండాగా ప్రచారం చేస్తుంటుంది. పార్టీ మొత్తంలోనే ఆతిశీ ఉన్నత విద్యావంతురాలు కావడం రాజకీయాలకు బాగా కలిసొచ్చింది. దిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. అనంతరం రోడ్స్ స్కాలర్‌షిప్‌పై ఆక్స్‌ఫర్డ్‌లో విద్యాభ్యాసం చేశారు. ఆప్‌లో చేరడానికి ముందు ఆమె ఏడేళ్లపాటు మధ్యప్రదేశ్‌లోని గ్రామీణప్రాంతాల్లో సేంద్రియ వ్యవసాయం, విద్యాభ్యాసంపై పని చేశారు. చాలా ఎన్‌జీవోలతో కలిసి పనిచేసిన అనుభవం ఆమెకు ఉంది. 2015లో మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వా జిల్లాలో జరిగిన జల్ సత్యాగ్రహ్‌లో పాల్గొన్నారు. ఈ సమయంలోనే ఆప్ సభ్యులతో పరిచయాలు ఏర్పడి.. పార్టీ ఆవిర్భావ సమయంలో సభ్యత్వం తీసుకొన్నారు. 2013 ఎన్నికల మేనిఫెస్టో డ్రాఫ్టింగ్ కమిటీ సభ్యురాలిగా బాధ్యతలు నిర్వహించారు. తొలినాళ్లలో పార్టీ పాలసీ తయారీలో ఆమె కీలక భూమిక పోషించారు. ఇది పట్టణ, మధ్యతరగతి వర్గాల్లో ఆప్‌నకు మంచి ఇమేజ్ ఇచ్చే అంశం. ఆతిశీ 1981 జూన్ 8న జన్మించారు. ఆతిశీ పేరు మధ్యలో 'మార్లీనా' అనే పేరు చేర్చడం వెనక ఓ ఆసక్తికర అంశం ఉంది. ఆమె తల్లిదండ్రులు విజయ్ సింగ్, త్రిప్త వాహి ప్రొఫెసర్లు. వారు కార్ల్ మార్క్స్, లెనిన్ పేర్లలోని కొన్ని భాగాలను కలిపి 'మార్లీనా' అనే పేరును చేర్చారు. 2018 ఎన్నికల ముందు నుంచి ఆతిశీ తన ఇంటి పేరును వాడటం మానేశారు. 2003లో ఆక్స్‌ఫర్డ్ నుంచి హిస్టరీలో మాస్టర్స్ చేశారు. ఆ తర్వాత 2005లో రోడ్స్ స్కాలర్ షిప్ ఆమెకు లభించింది.
2019 లోక్ సభ ఎన్నికల్లో ఆమె తూర్పు దిల్లీ నుంచి ఆప్ అభ్యర్థిగా మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్‌పై పోటీచేసి 4.5 లక్షల ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె దక్షిణ దిల్లీలోని కల్కాజీ నియోజకవర్గం నుంచి పార్టీ టికెట్‌పై బరిలోకి దిగి 11వేల ఓట్ల మెజార్టీతో భాజపా అభ్యర్థిపై విజయం సాధించారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999